ప్రజాజ్యోతి
కరీంనగర్
రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి
సోమవారం 10, ఆగస్టు 2026 www.prajajyothinews.com పేజీలు :10

# ఘనంగా ముత్యాల పోచమ్మ బోనాలు



**పెద్దపల్లి ప్రతినిధి ఆగస్టు 9 ప్రజా జ్యోతి:** ఆషాఢ మాసం చివరి ఆదివారం సందర్భంగా పెద్దపల్లి పట్టణంల ోని ముత్యాల పోచమ్మవాడలో బోనాల ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం ఆనవాయితీగా నిర్వహించే ఈ ఉత్సవాల్లో భాగంగా ముత్యాల పోచమ్మవాడకు చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో బోనాలను ఎత్తుకున్నారు. డప్పు మేళాలు, నృత్యాల నడుమ బోనాల ఊరేగింపు ముత్యాల పోచమ్మవాడ నుంచి ప్రారంభమై మజీద్ మెయిన్ రోడ్డు, జెండా మీదుగా ముత్యాల పోచమ్మ తల్లి ఆలయం వరకు సాగింది. అనంతరం అమ్మవారికి బోనాల




# సాంస్కృతిక సారథిలో.. ఉపాధి అవకాశాలు కల్పించాలి

**-టీపీసీసీ సాంస్కృతిక సేన విజ్ఞప్తి**
**-ఎమ్మెల్యే విజయరమణారావు చేతుల మీదుగా 'పెద్దపల్లి ముద్దుబిడ్డ మన విజన్న' పాట విడుదల**

పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు 7 ప్రజా జ్యోతి: తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఆట, పాటలతో ప్రజలను చైతన్యపరిచిన కళాకారులకు 'సాంస్కృతిక సారథి'లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) సాంస్కృతిక సేన పెద్దపల్లి జిల్లా కమిటీ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావుకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టీపీసీసీ సాంస్కృతిక సేన జిల్లా అధ్యక్షుడు పిట్టల రమేష్ రచించి ఆలపించిన 'పెద్దపల్లి ముద్దుబిడ్డ మన విజన్న' అనే పాటను ఎమ్మెల్యే విజయరమణారావు ఆవిష్కరించారు. అనంతరం కళాకారుల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లిన పిట్టల రమేష్ మాట్లాడుతూ, తెలంగాణ మలిదశ ఉద్యమంలో గజ్జె కట్టి, పల్లెపల్లె తిరుగుతూ ధూం ధాం వేదికలపై ప్రదర్శనలు ఇచ్చి ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం కళాకారులు విశేషంగా కృషి చేశారని గుర్తు చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన సాంస్కృతిక సారథిలో కేవలం 550 మంది కళాకారులకు మాత్రమే ఉద్యోగాలు కల్పించి,

# మద్యం ఉచితంగా ఇవ్వలేదని వైన్‌షాప్‌లోకి చొరబడి దౌర్జన్యం



**-షాప్ గ్రిల్, ఫ్యాన్లు, మద్యం బాటిళ్ల ధ్వంసం**
**.. హత్య చేస్తామని బెదిరింపులు**
**-పోలీసులకు ఫిర్యాదు చేసిన వైన్‌షాప్ నిర్వాహకుడు**

పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్ట్09 ప్రజా జ్యోతి,; మద్యం ఉచితంగా ఇవ్వలేదన్న కారణంతో ముగ్గురు వ్యక్తులు వైన్‌షాప్‌లోకి అక్రమంగా ప్రవేశించి దౌర్జన్యానికి పాల్పడటంతో పాటు షాప్ ఆస్తులను ధ్వంసం చేసి, హత్య చేస్తామని బెదిరించిన ఘటన పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని హన్మంతునిపేటలో చోటుచేసుకుంది. వైన్‌షాప్

# పేదవారి కి ఒక్కపూటైన ఆహారం అందిద్దాం

**– మై వేములవాడ సేవా ట్రస్ట్**



వేములవాడ,ఆగస్టు,9:ప్రజాజ్యోతి. ట్రస్టు ఆధ్వర్యంలో దాతల స హకారంతో 1947 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్య క్రమం లో భాగంగా ఆదివారం స్థానిక టీటీడీ ధర్మశాల రాజన్న భీమేశ్వర ఆలయా లమువద్ద పేదలకుఅన్న దానంనిర్వహించా రు.చామనపల్లి .తేజకపుట్టినరోజుసందర్భంగావీరిఅమ్మనాన్న,నవీన్,కుమార్ ,స్వప్న,దంపతులు ,కుటుంబసభ్యులు ,అన్నదానం చేశారు. పుట్టినరోజుపెళ్లిరోజుకార్యక్రమాలకు పేదలకు ఒక్కపూట అన్నదానం

# సోషల్ మీడియాలో బాధ్యతగా వ్యవహరించాలి

**– వాట్సాప్ గ్రూపుల్లో అనవసర చాటింగ్‌పై పోలీసుల హెచ్చరిక**

**మేడిపల్లి ఆగస్టు 9 ప్రజా జ్యోతి** మేడిపల్లి, భీమారం మండలాల ప్రజలు, ప్రజాప్రతినిధులు, యువకులు సోషల్ మీడియాలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని మేడిపల్లి ఎస్ఐ ఎం. శ్రీధర్‌రెడ్డి సూచించారు. వాట్సాప్ గ్రూపుల్లో అనవసంమైన, అభ్యంతరకరమైన సందేశాలు పోస్టు చేయడం, తప్పుడు సమాచారం ప్రచారం చేయడం, వ్యక్తుల ప్రతిష్టకు భంగం కలిగించేలా వ్యాఖ్యలు చేయడం వంటివి చేయవద్దని హెచ్చరించారు. రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు,



# భూ తగాదాలో ఇరు వర్గాల ఘర్షణ.. మహిళకు తీవ్ర గాయం

**– 2015 ఒప్పంద పత్రం ఉన్నా న్యాయం జరగడం లేదంటున్న బాధితులు**
**–సర్పంచ్ నుంచి ప్రాణభయం ఉందంటూ పోలీసులను ఆశ్రయించిన కుటుంబం**



**వీణవంక, ఆగస్టు 9 ( ప్రజాజ్యోతి )** కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం వీణవంక మండలం లక్మాజిపల్లి గ్రామంలో ఐదు గుంటల భూమికి సంబంధించిన వివాదం ఇరు వర్గాల మధ్య ఘర్షణకు దారితీసింది. ఈ ఘటనలో గెల్లు శ్రీనివాస్ యాదవ్ కుటుంబానికి చెందిన రజితకు కాలికి తీవ్ర గాయం కావడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు బాధితులు తెలిపారు. బాధితుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ తెలిపిన వివరాల ప్రకారం.. తమకు సంబంధించిన ఐదు గుంటల భూమి విషయంలో కొంతకాలంగా వివాదం కొనసాగుతోందన్నారు. ఈ క్రమంలో ఇరు వర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుని దాడి జరిగినట్లు పేర్కొన్నారు. దాడిలో తన భార్య రజిత పై సర్పంచ్ శ్రీనివాస్ దాడి చేయగా కాలుకు బలమైన గాయం కావడంతో ఆసుపత్రిలో చేర్పించినట్లు తెలిపారు. ఈ భూమి వివాదానికి



సంబంధించి గ్రామ పెద్దమనుషుల సమక్షంలో 2015లో జరిగిన ఒప్పందానికి సంబంధించిన పత్రం తమ వద్ద ఉందని గెల్లు శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. అయినప్పటికీ తమకు న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు బాధితులు తెలిపారు. తమకు న్యాయం చేయడంతో పాటు రక్షణ కల్పించాలని పోలీసులను కోరారు. గ్రామ సర్పంచ్ గెల్లు శ్రీనివాస్ యాదవ్ వల్ల తమ కుటుంబానికి ప్రాణభయం ఉందని బాధితులు ఆరోపించారు. ఈ భూ వివాదంపై పోలీసులు విచారణ జరిపి, ఇరు వర్గాల వాదనలు మరియు అందుబాటులో ఉన్న పత్రాలను పరిశీలించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు.

# శ్రీ ఉజ్జయినీ మహాకాళి అమ్మవారిని దర్శించుకున్న వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

**– బోనాల ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు: చైర్మన్**



**వేములవాడ,ఆగస్టు,9:ప్రజాజ్యోతి.** వేములవాడ పట్టణంలోని మహంకాళి చౌరస్తా బ్రిడ్జి వద్ద గల శ్రీ ఉజ్జయినీ మహాకాళి దేవాలయంలో ఆషాడమాస బోనాల జాతర ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆదివారం ఉత్సవాల్లో భాగంగా గుడి వద్ద భక్తులకు ఉత్సవ విగ్రహాల దర్శనం కల్పించగా, వికాస తరంగిణి వారిచే అమ్మవార్ల పారాయణం, అఖండ భజన కార్యక్రమాలు ఆధ్యాత్మిక వాతావరణంలో సాగుతున్నాయి. ?ఈ సందర్భంగా వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఆయనకు అమ్మవారి చిత్రపటం, తీర్థప్రసాదాలు అందజేశారు. ?అనంతరం మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ... ఆషాడమాస బోనాల ఉత్సవాల సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఉజ్జయినీ మహాకాళి అమ్మవారి దివ్య ఆశీస్సులతో పట్టణ ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో సంతోషంగా ఉండాలని ప్రార్థించినట్లు పేర్కొన్నారు. పట్టణంలో జాతర ఉత్సవాలు అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో జరగడం సంతోషకరమని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మున్సిపాలిటీ తరపున అన్ని రకాల ఏర్పాట్లు చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పట్టణ కౌన్సిలర్, అన్నారపు. శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు,నాగుల. విష్ణు ప్రసాద్, ఆలయ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

# సాయిని మల్లేశంను ఘనంగా సన్మానించిన రాంనగర్ మార్క్ ఫెడ్ అసోసియేషన్

**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 9 (ప్రజాజ్యోతి )** కరీంనగర్ పట్టణం రామ్‌నగర్ మార్క్‌ఫెడ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం రోజున భారతీయ జనతా పార్టీ కరీంనగర్ జిల్లా శాఖ నూతన అధ్యక్షులుగా నియమితులైన సాయిని మల్లేశంను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రముఖులు సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని సాయిని మల్లేశంకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామ్‌నగర్ మార్క్‌ఫెడ్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రమోద్ రావు, ప్రధాన కార్యదర్శి గిరి నరేందర్, అధిరెడ్డి వెంకటేశం, రవీందర్ , అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అలాగే కరీంనగర్ పట్టణంలో పలు ప్రాంతాల్లో పలు అసోసియేషన్ల బాధ్యులు, బిజెపి నాయకులు జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశంను ఘనంగా సన్మానించారు.

**తెలంగాణ సాంప్రదాయానికి ప్రతిక బోనాలు..**

తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయానికి , వైభవానికి ప్రతీకగా బోనాలు నిలుస్తాయని బిజెపి జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం అన్నారు. ఆదివారం రోజున కరీంనగర్ పట్టణం కొత్త యస్వాడ లో జరిగిన బోనాల వేడుకల్లో జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం పాల్గొన్నారు. అమ్మవారి దయతో ప్రజలందరూ సుభిక్షంగా, సుఖ సంతోషాలతో



ఉండాలని సాయిని మల్లేశం ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కొత్త యస్వాడ స్థానికులు నూతన జిల్లా అధ్యక్షులుగా నియమితులైన సాయిని మల్లేశం ను ఘనంగా సన్మానించారు.

**బిజెపి ఈస్ట్ జోన్ అధ్యక్షునికి పరామర్శ.**

బిజెపి ఈస్ట్ జోన్ అధ్యక్షులు అవదుర్తి శ్రీనివాస్ తండ్రి ఇటీవల మృతి చెందారు. ఆదివారం రోజున బిజెపి జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. శ్రీనివాస్ తండ్రి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.

# మహాత్మానగర్ లో ఘనంగా పోచమ్మ బోనాలు



**తిమ్మాపూర్,ఆగస్టు 9 ( ప్రజాజ్యోతి ) :-** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మనగర్ గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో డప్పు చప్పుల్ల మధ్య ఆట పాటలతో ఘనంగా పోచమ్మ బోనాలు నిర్వహించారు. మహిళలు బోనాలు అమ్మవారి కి సమర్పించి పిల్లలు పెద్దలు బాగుండాలని వేడుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ పొన్నాల సంపత్ మాట్లాడుతూ వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు పండాలని అలాగే గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని పోచమ్మను వేడుకున్నామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మహిళలు పిల్లలు పెద్దలు,రజక సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పేదవారి కి ఒక్కపూటైన ఆహారం అందిద్దాం

**మై వేములవాడ సేవా ట్రస్ట్**



**వేములవాడ,ఆగస్టు,9:ప్రజాజ్యోతి.** ట్రస్టు ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1947 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా ఆదివారం స్థానిక టీటీడీ ధర్మశాల రాజన్న భీమేశ్వర ఆలయా లమువద్ద పేదలకుఅన్న దానంనిర్వహించారు. చామనపల్లి. తేజకపుట్టినరోజుసందర్భంగావీరిఅమ్మనాన్న,నవీన్ ,కుమార్,స్వప్న,దంపతులు,కుటుంబసభ్యులు,అన్నదానం చేశారు. పుట్టినరోజుపెళ్ళిరోజుకాం ్యక్రమాలకు పేదలకు ఒక్క పూట అన్నదానం చేయలనుకునేదా తలుట్రస్టుసభ్యుల నుగానిట్రస్ట్,నంబరు9246939388కుసం ప్రదించాలనిట్రస్టుని ర్వాహకులు,మధు .మహేష్,కోరారు. నేటికార్యక్రమంలోట్రస్టుసభ్యులునాగుల. చంద్రశేఖర్,తోట. రాజు,కౌన్సిలర్,సగ్గు. రాహుల్,పసుల. శ్రీధర్,చింతకుంట .భరత్,ముంజ. వెంకటేష్ గౌడ్, లాడే. రామా రావు పాల్గొన్నారు

# నకిలీ సర్టిఫికెట్లతో ఉద్యోగాలు పొందిన వారిపై చర్యలు తీసుకోవాలి



**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు 9 ప్రజా జ్యోతి:** ఇంటర్మీడియట్ విద్యాశాఖలో నకిలీ విద్యార్హత సర్టిఫికెట్లతో 37 మంది జూనియర్ లెక్చరర్లు ఉద్యో గాలు పొందినట్లు వెలుగులోకి వచ్చిన నేపథ్యంలో సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి జిల్లాల ప్రశాంత్ డిమాండ్ చేశారు. 360 మంది జూనియర్ లెక్చరర్ల సర్టిఫికెట్ల పరిశీలనలో 37 మంది సర్టిఫికెట్లపై అనుమానాలు వ్యక్తమైనట్లు వచ్చిన వార్తలు ఆందోళన కలిగిస్తున్నా యని అన్నారు. సర్టిఫికెట్లను ధృవీకరించిన అధికారులు, నియామక ప్రక్రియలో పాల్గొన్న బాధ్యుల పాత్రపైనా విచారణ జరపాలని కోరా రు. ఇతర రాష్ట్రాలు, విశ్వవిద్యాలయాల పేర్లతో జారీ చేసిన సర్టిఫి కెట్లను ప్రత్యేకంగా వెరిఫై చేయాలని, ఇంటర్మీడియట్ విద్యాశాఖలోని అధ్యాపకుల విద్యార్హతలను డిజిటల్ విధానంలో మరోసారి పరిశీలి ంచాలని ప్రశాంత్ డిమాండ్ చేశారు. నకిలీ సర్టిఫికెట్ల వ్యవహారంలో ఎవరినైనా రక్షించే ప్రయత్నాలు జరిగితే ఎస్ఎఫ్ఐ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని హెచ్చరించారు.

## ఘనంగా ముత్యాల పోచమ్మ బోనాలు



**పెద్దపల్లి ప్రతినిధి ఆగస్టు 9 ప్రజా జ్యోతి:** ఆషాఢ మాసం చివరి ఆదివారం సందర్భంగా పెద్దపల్లి పట్టణంలోని ముత్యాల పోచమ్మవాడలో బోనాల ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం ఆనవాయితీగా నిర్వహించే ఈ ఉత్సవాల్లో భాగంగా ముత్యాల పోచమ్మవాడకు చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో బోనాలను ఎత్తుకున్నారు. డప్పు మేళాలు, నృత్యాల నడుమ బోనాల ఊరేగింపు ముత్యాల పోచమ్మవాడ నుంచి ప్రారంభమై మజీద్ మెయిన్ రోడ్డు, జెండా మీదుగా ముత్యాల పోచమ్మ తల్లి ఆలయం వం-కు సాగింది. అనంతరం అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి పట్టణ ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, సమృద్ధిగా వర్షాలు కురిసి పాడి పంటలు సమృద్ధిగా పండాలని అమ్మవారిని ప్రార్థించారు. బోనాల ఉత్సవాల్లో ముత్యాల పోచమ్మవాడ ప్రజలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలు చాటుకున్నారు.

## కాంగ్రెస్ పార్టీకి యూత్ కాంగ్రెస్ కార్యకర్తలే పట్టుకొమ్మలు

### -ఘనంగా యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

### -యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బొంకూరి అవినాష్



**పెద్దపల్లి ప్రతినిధి ఆగస్టు 09 ప్రజా జ్యోతి;** కాంగ్రెస్ పార్టీకి యూత్ కాంగ్రెస్ కార్యకర్తలే పట్టుకొమ్మలని యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బొంకూరి అవినాష్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయం వద్ద ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి,యువజన కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు అవినాష్ మాట్లాడుతూ బడుగు,బలహీన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. యువతను రాజకీయంగా చైతన్యవంతులను చేయడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి యూత్ కాంగ్రెస్ నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. కాంగ్రెస్ సిద్ధాంతాలు,ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. స్థానిక ప్రజాసమస్యల పరిష్కారంతో పాటు యూత్ కాంగ్రెస్ కార్యక్రమాల నిర్వహణలో ఎమ్మెల్యే విజయరమణారావు సరైన మార్గదర్శకత్వం వహిస్తూ,ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తున్నారని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు శ్రావణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరంగి రాజు, గుమ్మడి ప్రసాద్, అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ తిరుమలేష్, జనరల్ సెక్రెటరీ ఆయుబ్ మహమ్మద్, రాకేష్, ఓదెల, జూలపల్లి మండలాల అధ్యక్షులు రాహుల్,దేవేందర్ తో పాటు పలువురు యువజన కాంగ్రెస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# ప్లాస్టిక్ నివారణకు ప్రజలు సహకరించాలి: సర్పంచ్

**ఇల్లంతకుంట ఆగస్టు 9(ప్రజా జ్యోతి)** సుప్రీంకోర్టు తీర్పు 2026 నిబంధనల ప్రకారం ప్రజారోగ్యం, పర్యావరణ పరిరక్షణకు అధిక ప్రాధాన్యతనిస్తూరాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని గ్రామపంచాయితీలో ఆగస్టు 15 నుంచి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నివారించేందుకు చర్యలు చేపడుతున్నట్లు సర్పంచ్ మందిని రాజు తెలిపారు. ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల కలిగే అనర్థాలను అరికట్టి, పరిశుభ్రమైన వాతావరణాన్ని గ్రామ ప్రజలకు అందించడమే లక్ష్యంగా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మామిడి.రాజు మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ బాధ్యతగా వ్యవహరించి ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, గ్రామ పరిశుభ్రతకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఇంటి పరిసరాలు, డ్రైనేజీలలో చెత్తాచెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలను వేస్తే రూ. 2,500 జరిమానా, వర్తక, వ్యాపార సముదాయాల ముందు చెత్త వేస్తే రూ. 5,000 జరిమానా విధించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఫంక్షన్ హాళ్లు, హోటళ్లలో ప్లాస్టిక్ వస్తువులను వినియోగిస్తే రూ. 25,000 జరిమానా విధించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు సైతం సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులను పూర్తిగా నివారించి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని కోరారు. గ్రామ ప్రజలందరూ కూడా కూరగాయాలుడమాంసం కోనుగోలు కోసం వెళ్లినపుడు టిఫిన్ డబ్బాలు వాడలని సూచించారు.



**నాలుగు రకాల డస్ట్‌బిన్ల పంపిణీ**

గ్రామంలో చెత్తను తడి చెత్త, పొడి చెత్త, శానిటరీ చెత్త, ప్రత్యేక చెత్తగా వేరు చేసేందుకు ప్రతి కుటుంబానికి నాలుగు రకాల డస్ట్‌బిన్లు అందించనున్నట్లు సర్పంచ్ తెలిపారు. ప్రతి కుటుంబం చెత్తను వేర్వేరుగా సేకరించి, గ్రామ పంచాయతీ చెత్త బండి వచ్చినప్పుడు ఆయా డస్ట్‌బిన్లలోని చెత్తను అందించాలని సూచించారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా, ప్రతి కుటుం బం విధిగా తమ ఇంటి ముందుకు వచ్చే గ్రామపంచాయతీ ట్రాక్టర్‌లో మాత్రమే వేయాలని కోరారు. ప్రజల సహకారంతో ఇల్లంతకుంటను పరిశుభ్రమైన, ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు

# అంబేద్కర్ ఆశయాలే సామాజిక మార్పుకు బాటలు

### -అంబేద్కర్ స్మరణతో ప్రజల్లో పెరుగుతున్న చైతన్యం

**ఎండపల్లి, ఆగస్టు 9, ప్రజా జ్యోతి** అంబేద్కర్‌ను కేవలం జయంతి వేడుకలకే పరిమితం చేయకుండా ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టాలనే ఉద్దేశంతో సమానత్వమే లక్ష్యంగా, సామాజిక న్యాయమే నినాదంగా ప్రతి ఆదివారం అంబేద్కర్ స్మరణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయి. దానిలో భాగంగా జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రాజారాంపల్లి లో తెలంగాణ ఉద్యమ కారులలో ఒకరైన పడిదం వెంకటేష్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో ముందుగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు,కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు సామాజిక సేవకులు ఏలేటి చంద్రారెడ్డి స్థానిక ఉపసర్పంచ్ ,ఉప సర్పంచ్ ల ఫోరం రాష్ట్ర కార్యదర్శి మేరుగు జానీ ,పలువురు మాట్లాడుతూ. కుల,సామాజిక వివక్షకు వ్యతిరేకంగా గళం వినిపిస్తూ,



హక్కుల కోసం పోరాడాలనే స్ఫూర్తిని ప్రజల్లో పెంపొందిస్తున్నామని,రాజ్యాంగ నిర్మాతగా అంబేద్కర్ అందించిన సేవలను స్మరించుకుంటూ ప్రజల్లో రాజ్యాంగ విలువలపై అవగాహన కనిపిస్తున్నారు,రాజ్యాంగ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని వివరిస్తూ సామాజిక చైతన్యాన్ని మరింత విస్తరించేందుకు కృషి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ అభిమానులు, పాల్గొన్నారు

## పూరి గుడిసెలో పూసిన నవ్వులు.. నిరుపేద కుటుంబానికి నీడనిచ్చిన ఎన్నారై దంపతులు!

**బీర్ పూర్, ఆగస్టు 3 (ప్రజా జ్యోతి):** కష్టాల కడలిలో కొట్టుమిట్టాడుతున్న ఆ కుటుంబానికి.. రెక్కల కష్టం తప్ప ఆసరా లేదు, తలదాచుకోవడానికి ఓ పూరి గుడిసె తప్ప మరే నీడ లేదు. జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండల కేంద్రానికి చెందిన సీపెల్లి జమున కథ ఇది. భర్త అకాల మరణంతో ముగ్గురు పిల్లల (ఇద్దరు కూతుర్లు, ఒక కుమారుడు) భారం ఆమెపై పడింది. కూలి పని చేస్తూ, వానకు నానుతూ, ఎండకు ఎండుతూ ఆ పూరి గుడిసెలోనే కాలం వెళ్లదీస్తున్న ఆ తల్లి దీనస్థితిని చూసి కాలం కరిగిపోలేదు.. కానీ సుదూర తీరాల్లో ఉన్న కొందరు మనసులు కరిగాయి. ఆస్ట్రేలియాలో స్థిరపడిన జగిత్యాల ఎన్నారై దంపతులు కోటగిరి రంజిత్-రాధికలు తాము సంపాదించిన దాంట్లో కొంత భాగాన్ని సమాజానికి తిరిగివ్వాలనుకున్నారు. ఒక నిరుపేద కుటుంబానికి శాశ్వత నీడను కల్పించాలనే సంకల్పంతో జగిత్యాల సామాజిక సేవకులు సామ ఉమాపతిని సంప్రదించారు. ఆ సేవా సంకల్పం అక్కడితో ఆగలేదు. ఉమాపతి ఈ విషయాన్ని ధర్మపురి సామాజిక సేవకుడు రేణికుంట రమేష్ దృష్టికి తీసుకెళ్లగా, రమేష్ స్వయంగా బాధ్యత తీసుకుని ఇల్లు నిర్మించేందుకు నడుం బిగించారు. ఎన్నారై దంపతులు అందించిన రూ. 2.60 లక్షల ఆర్థిక సాయంతో, రేణికుంట రమేష్ పర్యవేక్షణలో ఆ పూరి గుడిసె స్థానంలో ఒక అందమైన నూతన గృహం రూపుదిద్దుకుంది. ఆదివారం నాడు ఆ నిరుపేద కుటుంబం కళ్లలో ఆనందభాష్పాల మధ్య గృహప్రవేశ



మహోత్సవం అత్యంత వేడుకగా జరిగింది. రంజిత్ తల్లిదండ్రులైన కోటగిరి శ్రవణ్-కళ దంపతులు ముఖ్య అతిథులుగా విచ్చేసి ఈ నూతన గృహాన్ని ప్రారంభించారు. ఈ సంతోషకరమైన వేడుకలో సత్యసాయి అభయ హస్తం సభ్యులు, గ్రామ సర్పంచ్ హరీష్, ఉప సర్పంచ్ జితేందర్, లక్ష్మి నరసింహ స్వామి గుడి చైర్మన్ శ్రీనివాస్, డైరెక్టర్లు సత్యనారాయణ, రమేష్, సామాజిక సేవకులు గర్శకుర్తి రమేష్, ఆడెపు వెంకటేష్ గంగాధర్, బాపురెడ్డితో పాటు గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు. కష్టాల్లో ఉన్న తోటి మనుషులకు సాయం చేయడానికి ఖండంతరాల దూరం అడ్డుకాదని నిరూపించిన ఎన్నారై దంపతుల ఔదార్యాన్ని, వారికి సహకరించిన సామాజిక సేవకులను గ్రామం మొత్తం ముక్తకంఠంతో కొనియాడింది.

# సాంస్కృతిక సారథిలో ఉపాధి అవకాశాలు కల్పించాలి

## -టీపీసీసీ సాంస్కృతిక సేన విజ్ఞప్తి
## -ఎమ్మెల్యే విజయరమణారావు చేతుల మీదుగా 'పెద్దపల్లి ముద్దుబిడ్డ మన విజన్న' పాట విడుదల



**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు 7 ప్రజా జ్యోతి:** తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఆట, పాటలతో ప్రజలను చైతన్యపరిచిన కళాకారులకు 'సాంస్కృతిక సారథి'లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) సాంస్కృతిక సేన పెద్దపల్లి జిల్లా కమిటీ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావుకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టీపీసీసీ సాంస్కృతిక సేన జిల్లా అధ్యక్షుడు పిట్టల రమేష్ రచించి ఆలపించిన ' పెద్దపల్లి ముద్దుబిడ్డ మన విజన్న ' అనే పాటను ఎమ్మెల్యే విజయరమణారావు ఆవిష్కరించారు. అనంతరం కళాకారుల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లిన పిట్టల రమేష్ మాట్లాడుతూ, తెలంగాణ మలిదశ ఉద్యమంలో గజ్జె కట్టి, పల్లెపల్లె తిరుగుతూ ధూం ధాం వేదికలపై ప్రదర్శనలు ఇచ్చి ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం కళాకారులు విశేషంగా కృషి చేశారని గుర్తు చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన సాంస్కృతిక సారథిలో కేవలం 550 మంది కళాకారులకు మాత్రమే ఉద్యోగాలు కల్పించి, వేలాది మంది ఉద్యమ కళాకారులను విస్మరించిందని ఆరోపించారు. ఈ అంశంపై పలుమార్లు ప్రభుత్వానికి వినతులు సమర్పించినప్పటికీ ఎలాంటి న్యాయం జరగలేదని, దీంతో గత 12 సంవత్సరాలుగా అనేక మంది కళాకారులు ఉపాధి లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ప్రజా ప్రభుత్వం అధికారంలో ఉన్న నేపథ్యంలో ఉద్యమ కళాకారులకు న్యాయం చేస్తూ సాంస్కృతిక సారథిలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలను తక్షణమే కల్పించాలని ఎమ్మెల్యే ద్వారా ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సాంస్కృతిక సేన పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి తూండ్ల రాజయ్య, గౌరవ అధ్యక్షుడు బుర్రగడ్డ రవి, దాసరి శ్రీనివాస్, పెనుగొండ ఎల్లయ్య, పూసల రమణాచారి, కన్నూరి రాజయ్య, పోలవేణి శ్రీనివాస్, తాండ్ర మహేష్ తదితర కళాకారులు పాల్గొన్నారు.

# ఆదివాసీల హక్కులను హరిస్తున్న ప్రభుత్వ విధానాలను అడ్డుకోవాలి

## -1/70, అటవీ హక్కుల చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి

**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు 9 ప్రజా జ్యోతి:** ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా పౌరహక్కుల కమిటీ (జూజ) ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు బొంకూరి లక్ష్మణ్ అధ్యక్షతన పెద్దపల్లి జిల్లా కేంద్రం అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పౌరహక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాధన కుమారస్వామి మాట్లాడుతూ..ఆదివాసీల హక్కులు, భూమి, అడవి, జీవనాధారాల పరిరక్షణపై ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. రాజ్యాంగం ఆదివాసీలకు కల్పించిన ప్రత్యేక రక్షణలు ఉన్నప్పటికీ, నేటికీ వారి భూములు, అడవులు, సహజ వనరులపై దోపిడీ కొనసాగుతుండటం ఆందోళనకరమని అన్నారుమైనింగ్, పరిశ్రమలు, ప్రాజెక్టులు, రహదారులు తదితర అభివృద్ధి కార్యక్రమాల పేరుతో ఆదివాసీలను వారి నివాస ప్రాంతాల నుంచి తరలించే చర్యలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు . అభివృద్ధి పేరుతో ఆదివాసీల ఉనికినే దెబ్బతీసే విధానాలను అభివృద్ధిగా పరిగణించలేమని స్పష్టం చేసింది. ఆదివాసీల భూములకు రక్షణ కల్పించేందుకు ఉద్దేశించిన 1/70 చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని, అక్రమంగా బదలాయించిన గిరిజన భూములను తిరిగి ఆదివాసీలకే అప్పగించాలని కోరింది. అలాగే అటవీ హక్కుల చట్టం--2006 ప్రకారం సాగు భూములు, నివాస హక్కులు, సామూహిక అటవీ హక్కులకు సంబంధించిన పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలని డిమాండ్ చేసింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు బొంకూరి లక్ష్మణ్ మాట్లాడుతూ...అటవి ప్రాంతాల్లో తరతరాలుగా జీవిస్తున్న ఆదివాసీలను ఆక్రమణదారులుగా చిత్రీకరి ంచడం సరికాదని, అడవిని కాపాడుతూ జీవిస్తున్న వారికే అటవీపై చట్టబద్ధమైన హక్కులు కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు . ాజుూా చట్టం ప్రకారం గ్రామసభలకు ఉన్న అధికారాలను పూర్తిస్థాయిలో అమలు చేసి, ఆదివాసీ ప్రాంతాల్లో భూమి, నీరు, అడవి, ఖనిజ వనరులపై నిర్ణయాలు తీసుకునే ముందు స్థానిక గ్రామసభల అభిప్రాయానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. రాష్ట్ర అధ్యక్షులు కె. విశ్వనాథ్‌లి మాట్లాడుతూ..ఆదివాసీ ప్రాంతాల్లో విద్య, వైద్యం, తాగునీరు, ఉపాధి, రహదారులు, గృహ వసతులు వంటి మౌలిక సదుపాయాలు ఇప్పటికీ తగిన స్థాయిలో లేవని, ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లను బలోపేతం చేయడంతో పాటు ఆదివాసీ యువతకు



నాణ్యమైన విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి గాండ్ల మల్లేశం మాట్లాడుతూ...ఆదివాసీలను వారి భూమి, అడవి, సంస్కృతి, జీవనాధారాల నుంచి వేరు చేయకుండా అభివృద్ధి విధానాలను రూపొందించాలని, నిర్వాసితులకు న్యాయమైన పునరావాసం, పరిహారం కల్పించిన తరువాతే ఏ ప్రాజెక్టునైనా ముందుకు తీసుకెళ్లాలని,ప్రపంచ ఆదివాసీ దినోత్సవం ఒక్కరోజు కార్యక్రమంగా కాకుండా ఆదివాసీల రాజ్యాంగబద్ధ హక్కుల పరిరక్షణకు ప్రభుత్వాలు, ప్రజాసంఘాలు, పౌర సమాజం నిరంతరం పోరాడాల్సిన సందర్భంగా గుర్తించాలని అన్నారు. తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుమ్మడి కొమురయ్య మాట్లాడుతూ... ఆదివాసీల భూమి--అడవి--జల వనరులపై వారి హక్కులను కాపాడటానికి, రాజ్యాంగం కల్పించిన రక్షణలను అమలు చేయడానికి ప్రజలందరూ సంఘటితంగా నిలవాలని, ఆదివాసీ గ్రామ సభ తీర్మాణాలను అమలు చేయాలనీ, పోడు భూములలో వ్యవసాయం చేసుకుంటున్న ఆదివాసీలకు హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాదన కుమార్ స్వామి తప్పదు రైతు సమస్యలు సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు ముడిమడుగుల మల్లన్న ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షులు కే విశ్వనాథ్ తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి గాండ్ల మల్లేశం పౌర హక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బొంకూర్ లక్ష్మణ్, బొడ్డుపల్లి రవి జిల్లా ఉపాధ్యక్షులు నారా వినోద్, జిల్లా కమిటీ సభ్యులు సత్యనారాయణ, శంకర్ తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గుమ్మడి కొమురయ్య పులిపాక రవీందర్ కమిటీ సభ్యులు రాజు, అంజన్న, దస్తగిరి సామాజిక ఉద్యమకారుడు ఎరుకల రాజన్న, రామిల్ల బాబు గూళ్ల రాజు, సిహెచ్ చందు,విష్ణు, ముత్యాల గ్రామ మాజీ సర్పంచ్ లావణ్య నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# పత్తిపాక లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ధర్మారం,ఆగస్టు9(ప్రజా జ్యోతి):** మండలంలోని పత్తిపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2006--07 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఎన్నో ఏళ్ల అనంతరం పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు ఒకే వేదికపై కలుసుకోవడంతో పాఠశాల ప్రాంగణం సందడిగా మారింది. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమ విద్యార్థి దశలోని మధుర జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. పాఠశాలలో కలిసి చదువుకున్న రోజులు, స్నేహితులతో గడిపిన సమయాలు, ఉపాధ్యాయుల బోధనలు, వారి మార్గదర్శకత్వాన్ని గుర్తుచేసుకుంటూ ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. చిన్ననాటి స్నేహితులు సంవత్సరాల తర్వాత కలుసుకోవడంతో పలువురు భావోద్వేగానికి గురయ్యారు. ఉపాధ్యాయులకు ఘన సన్మానం చేశారు. తమకు విద్యాబుద్ధులు నేర్పి, జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగడానికి మార్గనిర్దేశం చేసిన అప్పటి ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు సైతం తమ పూర్వ విద్యార్థులను ఇన్నేళ్ల తర్వాత కలుసుకోవడం ఆనందంగా ఉందని, వారు వివిధ రంగాల్లో స్థిరపడి అభివృద్ధి చెందడం తమకు గర్వకారణమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ.. తమ జీవితానికి పునాది వేసిన ప్రదేశం పత్తిపాక జడ్పీహెచ్ఎస్ పాఠశాలేనని,తమ విజయాల వెనుక ఉపాధ్యాయుల కృషి, ప్రోత్సాహం, మార్గదర్శకత్వం ఎంతో ఉందని తెలిపారు. పాఠశాలతో తమ అనుబంధాన్ని కొనసాగిస్తూ, భవిష్యత్తులో పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. పాత స్నేహాలు మరోసారి చిగురించడంతో పాటు పూర్వ విద్యార్థులు--ఉపాధ్యాయుల మధ్య ఉన్న ఆత్మీయ అనుబంధం మరింత బలపడింది. కార్యక్రమం ఆద్యంతం ఆహ్లాదకరమైన వాతావరణంలో కొనసాగింది. కార్యక్రమంలో 2006--07 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# భగత్ నగర్ లో ఘనంగా మైసమ్మ తల్లి బోనాలు

## బోనాల ఊరేగింపును ప్రారంభించిన యాదగిరి సునీల్ రావు



**కరీంనగర్ కార్పొరేషన్, ఆగస్టు 9(ప్రజాజ్యోతి ):-** తెలంగాణ విశిష్ట సంస్కృతికి ప్రతీక అయిన ఆషాడమాసం బోనాల పండుగను కరీంనగర్ లోని భగత్ నగర్ లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. దాసరి రాజ్ ప్రభాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మైసమ్మ తల్లి బోనాల వేడుకలకు బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, కరీంనగర్ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్, యాదగిరి సునీల్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం డప్పు వాయిద్యాలు, పోతరాజుల నృత్యాల మధ్య మైసమ్మ తల్లి బోనాల ఊరేగింపును ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చొప్పరి జయశ్రీ – వేణు, బోనాల నిర్వాహకులు దాసరి రాజ్ ప్రభాకర్, వీరితో పాటు పలువురు స్థానిక నాయకులు, కాలనీవాసులు, పాల్గొన్నారు...

# ఖిలవనపర్తిలో పోలీసుల కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

## పత్రాలు లేని 33 వాహనాలకు జరిమానా..



**ధర్మారం,ఆగస్టు9(ప్రజా జ్యోతి):** ధర్మారం మండలం ఖిలవనపర్తి గ్రామంలో ఆదివారం ఉదయం ఎస్సై ఎం.ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో విస్తృతంగా వాహనాల తనిఖీలు చేపట్టారు. సరైన పత్రాలు లేని 30 ద్విచక్ర వాహనాలతో పాటు మరో 3 వాహనాలకు జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా పోలీసులు గ్రామ ప్రజలకు గంజాయి,ఇతర మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు,యువతపై వాటి ప్రభావం గురించి వివరించాం. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని,వాటి వినియోగం, విక్రయాలపై సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. అలాగే రోడ్డు భద్రతా నిబంధనలు పాటించడం, హెల్మెట్ ధరించడం, వాహనాలకు సంబంధించిన ధ్రువపత్రాలను తప్పనిసరిగా వెంట ఉంచుకోవడం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామాల్లో నేరాల నియంత్రణలో సీసీటీవీ కెమెరాల ప్రాముఖ్యతను వివరించి, ప్రజలు తమ పరిసరాల్లో భద్రతకు సహకరించాలని కోరారు. మహిళల భద్రత, మహిళల పట్ల జరిగే నేరాల నివారణ, చట్టపరమైన చర్యలపై కూడా గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యమని, నేరాల నియంత్రణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని అధికారులు సూచించారు. ఈ కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాంలో పెద్దపల్లి ఎస్ఐ-2 నరేష్, ధర్మారం ఎస్ఐ ఎం. ప్రవీణ్ కుమార్‌తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కమ్మరి ఖాన్‌పేటలో దోమల నివారణకు ఫాగింగ్



**ధర్మారం, ఆగస్టు 9 (ప్రజా జ్యోతి):** వర్షాకాలం నేపథ్యంలో దోమల బెడదను నివారించేందుకు కమ్మరి ఖాన్‌పేట గ్రామంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఫాగింగ్ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ఇరుగురాల మహేష్ ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రధాన వీధులు, దోమలు వ్యాప్తి చెందే ప్రాంతాల్లో ఫాగింగ్ చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఇరుగురాల మహేష్ మాట్లాడుతూ.. వర్షాల కారణంగా ఇళ్ల పరిసరాలు, కాలువలు, ఖాళీ ప్రదేశాల్లో నీరు నిల్వ ఉండటంతో దోమలు వృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. దోమల ద్వారా డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా తదితర వ్యాధులు వ్యాప్తి చెందే ప్రమాదం ఉన్నందున ముందస్తు చర్యల్లో భాగంగా ఫాగింగ్ చేపట్టినట్లు తెలిపారు. ప్రజలు కూడా గ్రామపంచాయతీకి సహకరించాలని కోరారు. ఇళ్ల చుట్టూ నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, కూలర్లు, తొట్టెలు, పాత టైర్లలో నీరు నిల్వ ఉండకుండా చూడాలని సూచించారు. కిటికీలకు దోమతెరలు ఏర్పాటు చేసుకోవడంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# మద్యం ఉచితంగా ఇవ్వలేదని వైన్‌షాప్‌లోకి చొరబడి దౌర్జన్యం

**-షాప్ గ్రిల్, ఫ్యాన్లు, మద్యం బాటిళ్లు ధ్వంసం**

**.. హత్య చేస్తామని బెదిరింపులు**

**-పోలీసులకు ఫిర్యాదు చేసిన వైన్‌షాప్ నిర్వాహకుడు**




**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్ట్09 ప్రజా జ్యోతి.;** మద్యం ఉచితంగా ఇవ్వలేదన్న కారణంతో ముగ్గురు వ్యక్తులు వైన్‌షాప్‌లోకి అక్రమంగా ప్రవేశించి దౌర్జన్యానికి పాల్పడటంతో పాటు షాప్ ఆస్తులను ధ్వంసం చేసి, హత్య చేస్తామని బెదిరించిన ఘటన పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని హన్మంతునిపేటలో చోటుచేసుకుంది. వైన్‌షాప్ నిర్వాహకుడు విద్యాసాగర్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం.. ఈ నెల 8న శనివారం రాత్రి సుమారు 7.30 నుంచి 8 గంటల మధ్య సురభి కిరణ్‌రావు, శ్రీనివాస్‌రావు, పోలసాని సుధాకర్‌రావు అనే ముగ్గురు వ్యక్తులు హన్మంతునిపేటలోని గెజిట్ నంబర్ 12, లక్ష్మీ గణపతి వైన్స్‌లోకి బలవంతంగా ప్రవేశించినట్లు పేర్కొన్నారు. మద్యం ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేయగా, తాము అందుకు నిరాకరించడంతో తనను, సిబ్బందిని అసభ్య పదజాలంతో దూషిస్తూ హత్య చేస్తామని బెదిరించినట్లు ఫిర్యాదులో తెలిపారు. అనంతరం షాప్ గ్రిల్‌ను ధ్వంసం చేసి కౌంటర్ లోపలికి చొరబడి మద్యం బాటిళ్లను పగులగొట్టడంతో పాటు సీలింగ్ ఫ్యాన్ రెక్కలను విరగ్గొట్టినట్లు ఆరోపించారు. ఈ ఘటనలో షాప్‌కు భారీగా ఆస్తి నష్టం వాటిల్లిందని విద్యాసాగర్ తెలిపారు. నిందితుల బెదిరింపులతో తాను, తన సిబ్బంది తీవ్ర భయాందోళనలకు గురైనట్లు పేర్కొన్నారు. గతంలో కూడా కిరణ్‌రావు ఇదే విధంగా పలుమార్లు ఇబ్బందులకు గురిచేసినప్పటికీ, అప్పట్లో విషయాన్ని పెద్దది చేయకుండా వదిలేశామని, అయితే ఈసారి ఆస్తి నష్టంతో పాటు ప్రాణహాని కలిగించే విధంగా బెదిరింపులకు పాల్పడ్డారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఘటనకు సంబంధించిన సీసీటీవీ ఫుటేజ్, ఫొటోలు, ఇతర ఆధారాలు తమ వద్ద ఉన్నాయని, అవసరమైన సమయంలో వాటిని పోలీసులకు అందజేస్తామని విద్యాసాగర్ తెలిపారు. ఘటనపై సమగ్ర విచారణ జరిపి, నిందితులపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన పోలీసులను కోరారు. అలాగే భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తనకు, సిబ్బందికి, షాప్‌కు తగిన భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

# కాంగ్రెస్ సర్కారులో పేదలకు ఉచితంగా సన్నబియ్యం పంపిణీ..

**ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నాం..**

**తెలంగాణ రాష్ట్ర సాంప్రదాయానికి ప్రతీక బోనాల పండుగ..**

**ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు**



**పెద్దపల్లి ప్రతినిధి ఆగస్టు 9 ప్రజాజ్యోతి;** పెద్దపల్లి పట్టణంలోని శాంతినగర్ లో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు నూతన రేషన్ షాపును స్థానిక నాయకులతో కలిసి ప్రభుత్వవిప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ప్రారంభించారు. అనంతరం ఆషాఢ మాస బోనాల పండుగ మహోత్సవం సందర్భంగా పెద్దపల్లి పట్టణంలోని జెండా చౌరస్తా ప్రధాన రోడ్డులో గల శ్రీ కల్యాణమస్తు షాపింగ్ మాల్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బోనాల మహోత్సవ కార్యక్రమంలో గౌరవ ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ హయంలో పేదలకు ఉచితంగా సన్నబియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని నిరుపేదలకు గత ప్రభుత్వ హయాంలో రేషన్ కార్డులు మంజూరు చేయక వారిని మోసం చేశారని కానీ ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ సర్కార్లో అర్హులైన పేదలందరికీ నూతనంగా రేషన్ కార్డులు మంజూరు చేసి వారందరికీ సన్నబియ్యం పంపిణీ చేయడం జరుగుతుంది అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలు సుఖంగా ఉన్నారని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఆషాఢ మాసంలో ఘనంగా నిర్వహించే బోనాల పండుగ మన రాష్టానికే ప్రతీకగా నిలిచి మన సంస్కృతి సాంప్రదాయాలను మరింతగా ఉట్టిపడేలా జరుగుతున్నాయని మన బోనాల పండుగను మరింతగా ప్రోత్సహిస్తూ రాష్ట ప్రభుత్వం ఆర్థిక సహాయ సహకారాలు మరియు గుర్తింపును కలిగిస్తుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటే పేదల ప్రభుత్వం అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్, పట్టణ కౌన్సిలర్లు మరియు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియాలో బాధ్యతగా వ్యవహరించాలి

**– వాట్సాప్ గ్రూపుల్లో అనవసర చాటింగ్‌పై పోలీసుల హెచ్చరిక**

**మేడిపల్లి ఆగస్టు 9 ప్రజా జ్యోతి** మేడిపల్లి, భీమారం మండలాల ప్రజలు, ప్రజాప్రతినిధులు, యువకులు సోషల్ మీడియాలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని మేడిపల్లి ఎస్ఐ ఎం. శ్రీధర్‌రెడ్డి సూచించారు. వాట్సాప్ గ్రూపుల్లో అనవసరమైన, అభ్యంతరకరమైన సందేశాలు పోస్టు చేయడం, తప్పుడు సమాచారం ప్రచారం చేయడం, వ్యక్తుల ప్రతిష్టకు భంగం కలిగించేలా వ్యాఖ్యలు చేయడం వంటివి చేయవద్దని హెచ్చరించారు. రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీలకు సంబంధించిన అంశాలను సోషల్ మీడియాలో చర్చించే ముందు ఆలోచించాలని సూచించారు. వ్యక్తిగత ఫొటోలు, వీడియోలు, కుటుంబ వివరాలు లేదా ఇతర వ్యక్తిగత సమాచారాన్ని అనుమతి లేకుండా పోస్టు చేయడం, ఫార్వర్డ్ చేయడం నేరమని తెలిపారు .తెలియని వార్తలు, పుకార్లు, రెచ్చగొట్టే సందేశాలను ఇతరులకు ఫార్వర్డ్ చేయవద్దన్నారు. బెదిరింపులు, వేధింపులు, అసభ్యకర వ్యాఖ్యలు, ద్వేషపూరిత కంటెంట్ విషయంలో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



నిబంధనలు ఉల్లంఘించే వారిపై సరైన సమయంలో కేసులు నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తామని, సంబంధిత గ్రూప్ అడ్మిన్ల బాధ్యతను కూడా పరిశీలిస్తామని స్పష్టం చేశారు. "థింక్ బిఫోర్ యు పోస్ట్– వెరిఫై బిఫోర్ యు ఫార్వర్డ్ "అనే నినాదాన్ని గుర్తుంచుకుని సోషల్ మీడియాను బాధ్యతగా వినియోగించాలని, ప్రజా శాంతి, సామాజిక సామరస్యాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎస్ఐ శ్రీధర్‌రెడ్డి కోరారు.

# సీసీ రోడ్లు వేసి ఇరువైపుల మట్టి పొయ్యక . ఇబ్బందులు పడుతున్న ప్రజలు

### మండలములో ఎక్కడ చూసిన ఇదే తంతు.

### పట్టించుకోని అధికారులు.

కాల్వ శ్రీరాంపూర్ ఆగస్టు 9 (ప్రజా జ్యోతి) కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని . గ్రామాల్లో ప్రజల సౌకర్యార్థం సిసి రోడ్లు వేసిన సర్పంచులు . నాయకులు. సీసీ రోడ్లు వేసి రోడ్డు కిరువైపులా మట్టి పోయకపోవడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందుల కు గురి కావాల్సివస్తుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తప్పని పరిస్థితుల్లో ద్విచక్ర వాహనం. ఆటో. కార్లు. కిందికి దింపితే. పైకి ఎక్కే పరిస్థితి లేదు. దీనితో ఇబ్బందులకు గురి కావలసి వస్తుందని వాహనదారులు వాపోతున్నారు. కోట్లాది రూపాయలు హెచ్చించి ప్రజల సౌకర్యార్థం రోడ్డు వేయించిన ప్రభుత్వం. ఇరువైపులా మట్టి పోయించకపోవడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు . సిసి రోడ్లు వేసి డబ్బులు తీసుకొని చేతులు దులుపుకుంటున్నారే. తప్ప ఇరువైపులా మట్టి పోయించడం లేదని పలువురు విమర్శిస్తున్నారు. పర్యవేక్షించాల్సిన అధికారులు . చూస్తూ ఏమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని.



పలువురు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్య తీసుకొని. సిసి రోడ్లకు ఇరువైపులా మట్టి పోయించాలని ఆయా గ్రామాల ప్రజలు. కోరుతున్నారు.

# గొడ్డలితో నరికి కొడుకుని చంపబోయిన తండ్రి అరెస్ట్ రిమాండ్ కు తరలింపు

## – చందుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ రవీందర్




కోనరావుపేట, ఆగస్టు.9(ప్రజాజ్యోతి)కోయంరావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్కపేట గ్రామంలో దారుణం చోటుచేసుకుంది. కన్న కొడుకే వేధిస్తుండటంతో తట్టుకోలేకపోయిన తండ్రి గొడ్డలితో నరికి చంపేందుకు యత్నించిన సంఘటన స్థానికంగా కలకలం రేపింది. ఈ ఘటనకు సంబంధించిన వివరాలను చందుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ కె. రవీందర్ వెల్లడించారు. ?మల్కపేట గ్రామానికి చెందిన గుడిపేట రాఘవులు అలియాస్ రాఘవరెడ్డికి ఒక కొడుకు, కూతురు ఉన్నారు. కొడుకు గుడిపేట రాజేందర్ ఎలాంటి పనిపాట చేయకుండా, అప్పులు తీర్చకుండా ప్రతిరోజూ తండ్రిని కొడుతూ, తీవ్రంగా వేధిస్తుండేవాడు. ఈ క్రమంలోనే శనివారం మధ్యాహ్నం ఫ్యాన్ విషయంలో తండ్రితో గొడవపడి రాజేందర్ దాడి చేశాడు.?కొడుకు వేధింపులతో విసిగిపోయిన తండ్రి రాఘవరెడ్డి.. "వీడు బ్రతికి ఉంటే ఎప్పటికైనా నాకు ప్రమాదమే, నన్ను చంపేస్తాడు" అని భావించాడు. అదే రోజు సాయంత్రం ఇంట్లో నిద్రపోతున్న కొడుకు రాజేందర్‌పై గొడ్డలితో తలపై, ముఖంపై తీవ్రంగా నరికాడు. ఈ దాడిలో తీవ్ర గాయాలపాలైన రాజేందర్‌ను వెంటనే ఆసుపత్రికి తరలించగా, ప్రస్తుతం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో అత్యవసర చికిత్స పొందుతున్నాడు.?ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని వేగంగా విచారణ జరిపిన పోలీసులు నిందితుడు గుడిపేట రాఘవరెడ్డిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ రవీందర్ తెలిపారు. కేసు విచారణను వేగవంతంగా పూర్తి చేసిన కోనరావుపేట ఎస్ఐ ప్రశాంత్ రెడ్డిని, స్టేషన్ సిబ్బందిని ఈ సందర్భంగా సీఐ ప్రత్యేకంగా అభినందించారు.

# జగిత్యాలలో కళాకారుల ఆధ్వర్యంలో 'మహా బోనాల జాతర'

జగిత్యాల టౌన్, ఆగస్టు 9 (ప్రజా జ్యోతి): జగిత్యాల జిల్లా కేంద్రంలో ఈ నెల 11వ తేదీన కళాకారుల ఆధ్వర్యంలో 'మహా బోనాల జాతర'ను అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. శనివారం పట్టణంలోని స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జానపద మరియు వివిధ రంగాల కళాకారులు ఈ కార్యక్రమ వివరాలను వెల్లడించారు. జగిత్యాల గడ్డ 64 కళల కళాకారుల ఖిల్లా అని, సీనియర్లతో పాటు యువ కళాకారులు కూడా కలిసి ఈ వేడుకను విజయవంతం చేయడానికి నడుం బిగించారని వారు చెప్పారు. ఈ నెల 11న మినీ స్టేడియం నుండి ప్రారంభమయ్యే భారీ ఊరేగింపు పాత బస్టాండ్, తహసీల్ చౌరస్తా, టవర్ సర్కిల్ మీదుగా పోచమ్మవాడలోని పోచమ్మతల్లి ఆలయం వరకు కొనసాగుతుందని, అక్కడ అమ్మవారికి 51 రకాల బోనాలను సమర్పించనున్నట్లు వివరించారు. ఈ జాతర నిర్వహణకు అధికారులు, ప్రజాప్రతినిధులు సానుకూలంగా స్పందించారని, పోలీస్ శాఖ తరఫున పూర్తి భద్రత కల్పిస్తామని అధికారులు హామీ ఇచ్చారని తెలిపారు. డప్పు వాయిద్యాలు, జానపద కళారూపాల ప్రదర్శనలతో సాగే ఈ జాతరను సామాజిక బాధ్యతగా



స్వీకరించామని, జిల్లాలోని ప్రతి గ్రామం నుంచి ప్రజలు, మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రచయితలు ఎస్వీ మల్లిక్ తేజ, ఎండి అభి, పీఎల్ రెడ్డి, మామిడి మౌనిక, ఎములవాడ మహిపాల్, గాయకులు నడిగడ్డ రాజు, లక్ష్మి, గీతా, చుంచు మల్లేశం, దాగడ్ క్రాంతి, గంగాధర్ నాయక్, అల్లునూరి ప్రదీప్ కుమార్, సంగెం బాబు, మల్యాల సతీష్, నటి సిరి, యాంకర్ నమిలకొండ సాకేత్, డాన్స్ మాస్టర్లు చిరంజీవి, చాంద్ పాషా, నలువాల రాము, రాజేష్, ఆర్టిస్టులు కచ్చు మహేష్, శ్రీనివాస్, కొడిపెల్లి అభి, గడ్డం మోహన్ రెడ్డి, పాడ్ ప్లేయర్ సందీప్ రావుతో పాటు బోనాల జాతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం,



ఎండపల్లి, ఆగస్టు 9 ప్రజా జ్యోతి అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని రాజారాంపల్లి గ్రామానికి చెందిన తోటి తెగ కులస్తులు జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ సంగ రమేష్, ఉప సర్పంచ్ మెరుగు జానీ ముఖ్య అతిథులుగా హాజరై జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆదివాసీల హక్కులు, సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించుకోవాల్సిన ఆవశ్యకతపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు, తోటి తెగ కులస్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# గోండుగూడెంలో ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

బీర్ పూర్, ఆగస్టు 9 (ప్రజా జ్యోతి): బీర్ పూర్ మండల పరిధిలోని గోండుగూడెం గ్రామపంచాయతీలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక సర్పంచ్ పురుక దీపకల్పన – రాంచందర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక ఆదివాసీలు, గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆదివాసీ హక్కులు, జల్ జంగల్ జమీన్ కొరకు పోరాడి అమరులైన కొమురం భీమ్, రాంజీ గోండ్, బిర్సా ముండా, మరియు అంబేద్కర్ స్మరణార్థం భారీ ర్యాలీ నిర్వహించి, కొమురం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి జెండా ఆవిష్కరించారు. ఈ వేడుకల్లో ఆదివాసీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు చిక్రం భీమ్రావు, తొడసం రాజు, ఉప సర్పంచ్ పెంద్రం సీతారాం, వార్డు సభ్యులు పెంద్రం రాకేష్, చాకటి మణిరత్నం, గ్రామ పటేల్ పెంద్రం జలపతి, ఆర్క భీము, హాస్టల్ వార్డెన్ శ్రీనివాస్, విద్యార్థినులు మరియు గిరిజన నాయకులు పాల్గొన్నారు.



# రైతుల గొంతుక గోపాల్ రెడ్డి



కథలాపూర్, ఆగస్టు 9(ప్రజాజ్యోతి): కథలాపూర్‌లో బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో నూతనంగా కిసాన్ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమితులైన గోపాల్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు మల్యాల మారుతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో శాలువ కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. మారుతి మాట్లాడుతూ రాష్ట్ర అధికార ప్రతినిధి పదవి మండలానికి దక్కడం అదృష్టమని అన్నారు. రైతుల గొంతుక గోపాల్ రెడ్డి అని కొనియాడారు. నియామకానికి సహకరించిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి చెన్నమనేని వికాస్ రావు, జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపిలకు కృతజ్ఞతలు తెలిపారు. గోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. సామాన్య కార్యకర్తకు దక్కిన గౌరవంగా ఈ పదవిని భావిస్తున్నానని, రైతుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ రవి, జిల్లా కౌన్సిల్ సభ్యులు కథలాపూర్ మహేష్, సర్పంచ్లు మనోహర్, రమేష్, స్వప్న-జలంధర్, శ్రీధర్ ,మహేష్, శివ, ప్రతాప్, కిషోర్, అనీల్,శ్రీకర్, అనుదీప్ తదితరులు పాల్గొన్నారు.